పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారు సస్పెండ్

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు మండలంలో భారతీయ జనతా పార్టీకి వ్యతి రేకంగా పాల్పడుతున్న కుంజం సత్య నారాయణమ్మ, తుర్రం అశోక్, సోడి రమేష్, మోసం నరేష్, కురసం ప్రసాద్ లను పార్టీ నుంచి శాశ్వతంగా సస్పెండ్ చేస్తున్నట్లు బి జే పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కుంజ సత్యనారాయణమ్మ, తుట్టం అశోక్ గత రెండు సంవత్సరాలుగా మహిళా మోర్చా, గిరిజన మోర్చా పదవులు అనుభవిస్తూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్గొంటు న్నారని తెలిపారు. పార్టీ బలహీనపడే కార్యక్రమాల్లో భాగంగా వైఎస్ఆర్సిపి, సిపిఎం, ఏపీఎస్పీ పార్టీలకు ఏజెంట్గా వ్యవహరిస్తున్నారని, బహిరంగంగానే బిజెపి పార్టీని విమర్శిస్తూ ఉన్నారని అందువల్ల వీరిని శాశ్వతంగా సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. స్థాయిని మరిచి నిందలు మోపడం పార్టీ నిబంధన పాటించని వ్యక్తులు ఎవరైనా రాజకీయాలకు పనికిరారని అందుకే ఈ చర్య తీసుకున్నట్లు వెంకయ్య తెలిపారు.

ధర్మన్న పడాల్ అక్రమ అరెస్టును ఖండించండి

విశాలాంధ్ర - అరకులోయ : పాడేరు మన్యం అల్లూరి జిల్లా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న అక్రమ అరెస్టును ప్రతి ఒక్కరు ఖండించాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సందర్భంగా అనకాపల్లి జిల్లా చోడవరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్‌కు జి మాడుగుల మండలం మద్దుల పంద గ్రామంలో ఉదయం 6 గంటలకు పోలీసులు అరెస్ట్ చేసి జి.మాడుగుల స్టేషన్కు తరలించడం వైసిపి ప్రభుత్వం నిరంకుశ పిరికిపంద చర్య అని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ ప్రకటన ద్వారా చెప్పారు. అనకాపల్లి జిల్లా చోడవరం ప్రాంతంలో ముఖ్యమంత్రి పర్యటన చేస్తే అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి ప్రాంతంలో ఆదివాసి ఉద్యమ నాయకులపై నిర్బంధం కొనసాగించడం సరికాదని, ఎన్నికల సభలకు స్వేచ్ఛగా ప్రచారం చేసుకోలేని వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యం కోసం మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టుందని అన్నారు. ఆదివాసి ప్రాంతంలో ఆదివాసుల హక్కులు చట్టాలు రిజర్వేషన్లు పూర్తిగా ధ్వంసం చేస్తున్న వైసిపి, బిజెపి పాలకవర్గం ఆదివాసి ఉద్యమ నాయకులపై నిర్బంధాన్ని ప్రయోగించడం అక్రమ అరెస్టులు చేయడం భయభ్రాంతులకు గురి చేయడం తగదని తక్షణమే విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని చెప్పారు. నిరంకుశ వైసిపి పాలన ఓడించేందుకు ఆదివాసి ప్రజానీకం సన్నద్ధం కావాలని ఆదివాసి గిరిజన సంఘం పిలుపునిచ్చింది.

స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ

విశాలాంధ్ర - సీతంపేట : పాలకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శు భం బన్సల్ ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో తన నామినేషన్‌ను ఉప సంహ రించుకున్న స్వతంత్ర అభ్యర్థి నిమ్మక పాండు రంగ, ఇంకా 7 మంది అభ్యర్థుల బరిలో ఉన్నారని తెలిపారు.

ఎన్నికల వ్యయాలను ఖచ్చితంగా లెక్కించా

- పార్లమెంటరీ వ్యయ పరిశీలకులు గురు కరణ్ సింగ్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా విధులు విర్వర్తించాలని అరకు పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు గురు కరణ్ సింగ్ సూ చించారు. సోమవారం జిల్లాకు చేరుకున్న ఆయనను కలక్టర్ ఎం. విజయ సునీత, ఎస్.పి. తుహిన్ సిన్హా, డిఆర్ఓ బి. పద్మావతి కలక్టరేట్ వద్ద స్వాగతం పలికారు. అనంతరం కలక్టర్ చాంబర్ లో ఎన్నికల నిర్వహణ గూర్చి చర్చించారు. తదుపరి జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా గురు కరణ్ సింగ్ మాట్లాడుతూ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల వ్యయాల వివరాలను ఖచ్చితత్వంతో లెక్కించాలని, పోటీలో ఉండే అభ్యర్థులు ఖర్చుచేసే ప్రతి పైసా కూడా ఎన్నికల వ్యయంలోకే వస్తుందని, వాటిపై ఏఈఓలకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల వ్యయం లెక్కింపులో పనిచేసే బృందాల నుంచి ఎప్పటికపుడు వివరాలు సేకరించాలని, వాటిని సంబంధిత పట్టికల ద్వారా ఎన్నికల వ్యయ రిజిష్టరులో నమోదుచేయాలని సూచించారు. అదేవిధంగా పత్రికలు, వివిధ చానళ్లలో ప్రసారమైన ప్రకటనలు, చెల్లింపు వార్తలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలు విభాగాలు నిర్వహిస్తున్న రిజిష్టర్లను పరిశీలించారు. అదే విధంగా వివిధ చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల లైవ్‌ను, సి విజిల్ వాహనాల నిఘాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలక్టర్ ఎం. విజయ సునీత, ఎస్.పి. తుహిన్ సిన్హా, డిఆర్ఓ బి. పద్మావతి, ఎంసిఎంసి సభ్యులు పి. గోవింద రాజులు, నోడల్ అధికారులు ఎం. శివయ్య, సాయి నవీన్, ఎల్ బి వెంకట రావు, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టర్ అధికారుల పాత్ర కీలకం

రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో సెక్టర్ అధికారులు పాత్ర కీలకమని అరుకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి, ఐటీడీఏ పీవో వి .అభిషేక్ స్పష్టం చేశారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయం సమావేశ మందిరంలో, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం సెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ బూత్ లో ఏర్పాటు, ఈవీఎంల కమిషనింగ్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎంల సక్రమంగా పనిచేయకపోతే సెక్టార్ అధికారులకు ఫోన్ చేస్తారని చెప్పారు. వెంటనే స్పందించి సంబంధిత పరికరాన్ని మార్చాలని సూచించారు. ఫోల్ పర్సంటేజ్ ఎప్పటికప్పుడు సమాచారం అందించడానికి నియమించాలని చెప్పారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటలకు ముగించాలని చెప్పారు. ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి సార్వత్రిక ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్డిసివి. వి.ఎస్ శర్మ, తాసిల్దారులు బి.రవికుమార్, రాజా రామ్మోహన్ రావు, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి గీత రోడ్ షోకి విశేష ఆదరణ

ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా గిడ్డి ఈశ్వరిని గెలిపించాలన్న గీత

విశాలాంధ్ర - కొయ్యూరు : అల్లూరి సీతా రామరాజు జిల్లాకొయ్యూరులో అరకు కూటమి ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత నిర్వహించిన రోడ్ షో దద్దరిల్లి పోం యింది. మండుటెండలోనూ ఆమెకు జనాదరణ లభించింది. పాడేరు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థిని గిడ్డి ఈశ్వ రితో కలిసి ఆమె నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలు జేజేలు పలికారు. పాడేరు నియోజకవర్గం కొయ్యూరు మండలంలో రోడ్ షోలో వీరిద్దరికీ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రచార రథంపై నుంచే కొత్తపల్లి గీత వారికి అభివాదం తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గీత మాట్లాడుతూ ఎంపీగా కమలం గుర్తుకు, ఎమ్మెల్యేగా గిడ్డి ఈశ్వరికి సైకిల్ గుర్తుకు ఓటేసి ఉమ్మడి అభ్యర్థుల్ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్లు, బైకల రాలీ నిర్వహించగా కిలోమీటర్ల మేర జనం నిలిచిపోయి గీత, ఈశ్వరిని పలకరించారు. ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు స్వాగతం పలికి నీరాజనాలు తెలిపారు. రహదారి పొడవునా జయహో అంటూ నినాదాలు పలికారు. ఇంటింటికీ వెళ్లి గీత సమస్యలు తెలుసుకున్నారు. వెంటనే ఆమెకు గిరిజనులు తిలకం దిద్దారు. మరోసారి తనను అరకు ఎంపీగా గెలిపించాలని, ఎమ్మెల్యేగా ఈశ్వరిని గెలిపించాలని అభ్యర్థించారు. మొత్తానికి గిరిజనుల నుంచి కొత్తపల్లి గీతకు అఖండ స్వాగతం లభించిందనే చెప్పవచ్చు.

సంక్షేమ ఫలాలు అందాలంటే సీఎంగా జగనే ఉండాలి



విశాలాంధ్ర - పెదబయలు : పేదలకు పూర్తిస్థాయిలో సంక్షేమ ఫలాలు అందాలి అంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాలని అరకు వైకాపా ఎంపీ అభ్యర్థి గుమ్మ తనుజారాణి అరకు ఎమ్మెల్యే చిట్టి పాల్గుణ అన్నారు సోమవారం మండల కేంద్రంలో పర్యటించిన వారు పెదబయలు పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ గడప వద్దలకే సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని గిరిజన ప్రాంత ప్రజలకు ఎన్నడూ లేని విధంగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వడమే కాకుండా ఆయా పట్టాలకు రైతు భరోసా ఇచ్చి గిరిజన రైతులను ఆదుకున్నారని గ్రామ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి లక్షలాది ఉద్యోగాలు కల్పించిన ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని అన్నారు గ్రామాల్లో అన్ని రకాల పౌర సేవలు గ్రామ సచివాలయంలోనే అందుతున్నాయి అంటే జగన్ తోనే సాధ్యమైందన్నారు గిరిజన ప్రాంతంలో గత టిడిపి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ కేంద్రాలకు వెళ్లడానికి రోడ్డు లేని పరిస్థితి నుంచి నేడు అన్ని గ్రామ పంచాయతీలకు తారు రోడ్డు సదుపాయం కల్పించారని అన్నారు ప్రాథమిక ఆసుపత్రుల్లో ఆధునిక సదుపాయాలతో పాటుగా పూర్తిస్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేశారని ప్రతి పీహెచ్సీకి ఇద్దరు డాక్టర్లు నియామకం చేశారని ఫ్యామిలీ డాక్టర్ విధానంతో పేదవాడి ఇంటి వద్ద డాక్టర్ వెళ్లి వైద్యం అందించే విధానం అమలు చేసిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమే అన్నారు. ఇలాంటి సంక్షేమ పాలన అడ్డుకోవాలని చంద్రబాబు పవన్ కళ్యాణ్ కుట్రలు పన్నుతున్నారని వీరి కుట్రలను ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొండా వరహాలమ్మ రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ వి సన్యాసిరావు మాజీ జెడ్పిటిసిలు జర్సింగి గంగాభవాని కొంటా సూర్యనారాయణ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కాంతరి సురేష్ కుమార్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పాంగి సింహాచలం మండల నాయకులు కొర్ర కనకరాజు తమన్నా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేసింది

విశాలాంధ్ర - బెలగాం : వైసిపి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేసిందని, అగ్రిగోల్డ్ బాధితులు ఎవ్వరూ వైసిపి ప్రభుత్వానికి ఓటు వేయవద్దని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇవి నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2019లో ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులను నేను వున్నాను, నేను చూసాను మన ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలలో రూ.1180 కోట్లలను 20 వేల రూపాయల లోపు డిపాజిట్ చేసి ఉన్న అగ్రిగోల్డ్ బాధితులందరికీ చెల్లిం పులు చేస్తానని అలాగే ఆరు నెలలలో మిగిలిన బాధితులందరికీ పూర్తి వడ్డీతో సహా చెల్లించి న్యాయంచేస్తానని, అలాగే చనిపోయిన అగ్రిగోల్డ్ బాధితులకు చంద్రబాబు నాయుడు 3లక్షలు ఇస్తామని ప్రకటించారు కానీ మన ప్రభుత్వం వచ్చాక నేను ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియాను పువ్వుల్లో పెట్టి వారి కుటుంబాలకు చెల్లిస్తానని హామీ ఇచ్చి, జగన్మోహన్ రెడ్డి 19.5 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితుల ఓట్లను వేయించుకొని 151 సీట్లలో గెలుపొంది, ఇప్పుడు ఐదు సంవత్సరాలు పూర్తయినా బాధితులకు న్యాయం చేయలేదన్నారు. చనిపోయిన అగ్రిగోల్డ్ బాధితులకు ఇంతవరకు కూడా ఒక్కరూపాయి కూడా చెల్లించలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ బాధితులకు అన్ని విధాల న్యాయం చేస్తానని పొందుపరిచారని అదే అంశాన్ని 175 నియోజకవర్గాల్లో బలంగా తీసుకువెళ్లారని కానీ ఇంతవరకు అగ్రిగోల్డ్ విషయాన్ని పట్టించుకున్న పాపానికి పోలేదని, 2024 మేనిఫెస్టోలో కూడా అగ్రిగోల్డ్ బాధితుల అంశాన్ని లేవనెత్తకపోవడం ఒక్క మాట కూడామేనిఫెస్టోలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 20 వేల కోట్ల ఆస్తులను సిఐడి అటాచ్మెంట్ చేసి ఉండి కూడా కనీసం ఏడు వేల కోట్ల రూపాయలను బాధితులకు ఇవ్వడానికి ఈప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందని, కేవలం అగ్రిగోల్డ్ యజమాన్యానికి తొత్తులుగా వైసిపి ప్రభుత్వం తయారైందని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న అగ్రిగోల్డ్ బాధితులందరూ కూడా రానున్న మే 13వ తేదీ ఎన్నికల్లో ఎవ్వరు కూడా వైసిపి ప్రభుత్వానికి ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. కనీసం ఎన్డీఏ కూటమి మ్యానిఫెస్టోలో అగ్రిగోల్డ్ బాధితుల అంశాన్ని చేరుస్తారని ఆశిస్తున్నామన్నారు. గతంలో చేసిన తప్పును చంద్రబాబు నాయుడు ఇప్పుడు చేయరనే ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీఅయినా తెలుగుదేశం, జెనసేన, ఎన్డీఏ కూటమి పెద్దలకు అగ్రిగోల్డ్ కష్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం విజ్ఞప్తి చేసిందని తెలిపారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు లను అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు కలిసారని, దీనిపై వారు ప్రకటన చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో ఎవరికి ఓటు వేయాలనే విషయాన్ని త్వరలో రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తుందని దానికి బాధితులు అందరూ కట్టుబడి ఉంటామని అన్నారు. దీనిపై త్వరలో జిల్లా, నియోజకవర్గ కమిటీలు సమాయత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆర్వీస్ కుమార్, జిల్లా కార్యదర్శి సాలాపు అనంతరావు, పార్వతీపురం బ్రాంచి కార్యదర్శి బివి రమణ, నాయకులు సత్యానంద్ పాల్గొన్నారు.

మరోసారి ప్యాన్ గుర్తు పై ఓటు వేసి ఆశీర్వదించండి

మరింత అభివృద్ధి చేసి చూపిస్తా : ఎమ్మెల్యే అభ్యర్థి పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర - కురుపాం : మే 13 న జరుగబోయే సాధారణ ఎన్నికల్లో మరోసారి ప్యాన్ గుర్తు పై ఓటు వేసి ఆశీర్వదించాలని నియోజక వర్గంలో ఐదు మండలాల ను మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి కోరారు. సోమవారం మండలం లోని వలస బల్లేరు, జి.శివడ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలన లో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెట్టించామనీ, సంక్షేమ పథకాలు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా తలుపు తట్టీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దశాబ్దాలుగా నోచుకోని గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కేవలం నాలుగున్నర సంవత్సరాలు పాలనలో విద్యా, వైద్యం, రహదారులు, త్రాగు నీరు సౌకర్యాలు ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వం దే నని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి మూడోసారి హ్యాట్రిక్ విజయం ఇవ్వాలని కోరారు. ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, మండల కన్వీనర్ గౌరీశంకర్, నాయకులు గురుబిల్లి రాజారావు, మాజీ ఎంపీపీ ఇందిరా కుమారి, వైస్ ఎంపీపీ అప్పాజీరావు, రంగారావు,, మాజీ ఎఎంసి చైర్మన్ ఎన్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం : పడాల భూదేవి

విశాలాంధ్ర- సీతంపేట : క్యాంపు కార్యాలయం సీతంపేటలో 53 పంచాయతీలా ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించిన పడాల భూదేవి టీడీపీ ఇంచార్జ్ పాల కొండ. మాట్లాడుతూ మన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం కూటమిలో భాగంగా పొత్తు ధర్మం పాటించాలని, కూటమి యొక్క ఉమ్మడి అభ్యర్థులు ఎంపీ, ఎంఎల్ఎలను, ఎంపీగా కొత్తపల్లి గీతని కమలం గుర్తుపై, ఎమ్మెల్యే అభ్యర్థిగా నిమ్మక జయకృష్ణ ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. అలాగే బీజేపీ అధికార ప్రతినిధి సూచన మేరకు ప్రతి బూత్ నుండి ఇద్దరు క్రియాశీల కార్యకర్తలను ఎన్నుకొని వారియొక్క పేర్లను కార్యాలయానికి అందించాలని వారితో బూత్ మరియు మండల ఎన్నికల కమిటీ వేస్తారని చెప్పారు. మన నాయకులు కార్యకర్తలు ఉమ్మడి మేనిఫెస్టో ని ప్రజలలోనికి బలంగా తీసుకువెళ్లాలని, పోల్ మేనేజ్మెంట్ బూత్ లలో మంచిగా చేయాలనీ, సూపర్ సిక్స్ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సవర కుంపి, గిరిజన ప్రజాసమాఖ్య అధ్యక్షులు సవర మోహన్ పాల్, సవర కూర్మారావు, మాజీ ఎంపీటీసీ బి.జయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సవర మంగయ్య, మాజీ కోఆప్షన్ మెంబెర్ మూర మోహనరావు, మాజీ సర్పంచ్ సవర గంగయ్య, సవర మంగయ్య,వార్డ్ మెంబెర్ సవర మల్లేష్, సవర వేణుగోపాల్, సవర గణేష్,సవర రాధ, సవర సునీత, ఆరిక రాజేష్, ఆరిక మురళి, పువ్వల కైలాష్, సవర బాలరాజు, సవర శరత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పంఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో ఎన్నికల నిబంధనావళి అమలులో ఉన్న కారణంగా మే, జూన్ నెలలకు గాను ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాల ప్రకార పరిధిలో ఉన్న గ్రామాలు పింఛన్దారులకు పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో దేవకుమార్ వెల్లడించారు. మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, మంచం పట్టిన వారు, చక్రాల కుర్చీలకు పరిమితమైన వారు, సైనిక్ వెల్ఫేర్ పెన్షన్లను ఇంటింటికి సచివాలయ సిబ్బంది మే ఒకటో తేదీన అందజేస్తారని చెప్పారు. ఆయా జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. మిగిలినవారికి నేరుగా డిబిటి విధానం ద్వారా వారి అకౌంట్లో మే ఒకటో తేదీన పెన్షన్ మొత్తాన్ని జమ చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటికి పెన్షన్ ఇచ్చే వారి వివరాలు డిబిటీ ద్వారా పెన్షన్ జమ చేసే వారి వివరాలు సచివాలయాలలో ఉంచడం జరుగుతుందన్నారు. మొత్తం పెన్షన్ దారులు 8549 డిబిటి విధానంలో 6460 మంది, డిబిటి కానివారు 2089 మంది ఉన్నారన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు పోటీలో ఉన్న అభ్యర్థులు, పార్టీలు సహకరించాలని పార్ల మెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ద అన్నారు. ఎన్నికల తుది పోటీ జాబితాలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతి నిధులు, రాజకీయ పార్టీల అభ్యర్థులతో సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా సాధారణ పరిశీల కులుగా మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ప్రదే శాలలో ఎన్నికల ప్రచార రాతలు ఉండ రాద న్నారు. ప్రచారంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా పాటిం చాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, అరకు పార్ల మెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రచారంలో ఆయా అభ్యర్థులు తమ ప్రచారానికి మాత్రమే కట్టుబడి ఉండాలన్నారు. ప్రచారానికి ముందస్తు అనుమతి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఒకే తేదీ, ఒకే సమయంలో అనుమతులు ఇవ్వడం జరగదని ఆయన చెప్పారు. ఎక్కడ నియమాల ఉల్లంఘనలు ఉండరాదని, ఒకరిపై ఒకరు దూషణలు, హింస చెలరేగే విధంగా ప్రచారం ఉండరాదని ఆయన పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో పాడేరు, అరకు, రంపచోడవరంలలో అనుమతులు పొందుటకు అవకాశం కల్పించామని చెప్పారు.

ఏఎస్ఆర్ జిల్లాలో సాయంత్రం 4 గంటల వరకు పోలింగు :

అల్లూరి సీతారామరాజు జిల్లా (ఏఎస్ఆర్)లో వివిధ పరిస్థితుల దృష్ట్యా పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటలు వరకు మాత్రమే జరుగుతుందని అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. ఏఎస్ఆర్ జిల్లాలో ఎన్నికల ప్రచారం మే11 సాయ ంత్రం 4 గంటలతో ముగు స్తుందని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పాలకొండ, కురుపాం, సాలూరు నియోజక వర్గాల పరిధిలో పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు., పార్వతీపురం నియోజక వర్గంలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటలు వరకు పోలింగ్ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిభందనల మేరకే ఎన్నికల నిర్వహణ

- సాధారణ పరిశీలకులు కె. వివేకనందన్

విశాలాంధ్ర - రంపచోడవరం : త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలు ఎన్నికల సంఘం నిబంధనల మేరకే నిర్వహించడం జరుగు తుందని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించటానికి సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు కె. వివేకనందన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేసారు. సోమవారం పాడేరు లోని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నుండి రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోటీలో ఉన్న 12 మంది అభ్య ర్థులు, వారి ప్రతినిధులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి 518 ఈవీఎంలు, 518 వివి ప్యాడ్లు పంపిం చడం జరిగిందని, వాటిని రంపచోడవరం గిరిజన ఆశ్రమ పాఠశాల భవనంలో గల స్ట్రాంగ్ రూములో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో భద్రపరిచి సీలు వేయడం జరిగిందని తెలిపారు. మే ఒకటో తారీఖున రాజకీయ పార్టీల సమక్షంలో ర్యాండమైజేషన్ చేయడం జరుగు తుందన్నారు. పోలింగ్ ఏజంట్లకు, కౌంటింగ్ ఏజెంట్లకు పాసులు జారీ చేయా లని ఆర్ ఓను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములో సిసి టీవీలు ఏర్పాటు చేయడం జరిగిందని, 24 7 ప్రతిష్టాత్మకమైన భద్రత కల్పిం చడం జరిగిందని వివరించారు. 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. వచ్చేనెల మూడు నాలుగు ఐదు తేదీలలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో కమీషనింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలు వీడియో గ్రాఫింగ్ చేయించాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి యం. విజయ సునీత మాట్లాడుతూ 399 పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల లోపు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారం చేయరాదన్నారు. మే నెల 13వ తారీకు ఉదయం 05.30 గంటలకు రాజకీయ పార్టీలకు సంబంధించిన ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. మే నెల 13వ తారీకు ఉదయం ఏడు గంటల నుండి సాయంకాలం నాలుగు తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల పేర్లు 399 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల రోజున తప్పనిసారిగా ప్రకటించాలన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల ఐడి ప్రూఫ్లలో ఒక ప్రూఫ్ ను చూపించి ఓటు హక్కు వినియోగించు కోవచ్చన్నారు. రంప చోడవరం అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. ఈ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో రంపచోడవరం నుండి తాసిల్దార్ ఎ.కృష్ణ జ్యోతి, డిప్యూటీ తాసిల్దార్లు శ్రీధర్, శివ, రాజు, విశ్వనాథ్, బాలాజీ, చైతన్య, సరిత, సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు అభ్యర్థులు పాల్గొన్నారు.

సీపీఐ సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టో విడుదల.. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - పాలకొండ : భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర సమితి ఆమోదించిన మేనిఫెస్టోను పాలకొండలో జరిగిన నియోజకవర్గ సమావేశంలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కురంగి మన్మధరావు మాట్లాడుతూ దేశంలో మతం పేరుతో ప్రజలను విభజించి ప్రభుత్వ రంగ సంస్థలను బహుళ జాతి సంస్థలైన ఆదాని,అంబానీ వంటి వారికి అప్పజెప్పడానికి బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న మే 13 సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి గోరి కట్టే విధంగా ప్రజలు తీర్పు నివ్వాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐపార్టీ నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం,జనసేన పార్టీలు ఈ రాష్ట్రానికి ఏం చేసిందని బిజెపితో చెలిమి చేస్తూ వీరు ప్రజలకు చేసింది శూన్యమేనని ఎద్దేవ చేశారు. ఉత్తరాంధ్రకే తలమానికంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం చేస్తామని చెప్పినందుకా, ఇచ్చిన విభజన హామీలు ఒక్కటి అమలు చేయనుందుకా, సంవత్సరానికి రెండు కోట్ల మందికి ఉద్యోగులు ఇస్తామని చెప్పి మాట తప్పినందుకా, విదేశాల్లో మగ్గుతున్న లక్షల కోట్ల రూపాయలను తెప్పించి ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలును వారి ఎకౌంట్లలో జమస్తామని హామీ చూసి ఎగ్గొట్టేసి నందుకా, తిరుపతి వెంకన్న సాక్షిగా సాక్షాత్తు దేశ ప్రధాని మాటకారి అయిన నరేంద్ర మోడీహామీ ఇచ్చిన హామీని తుంగలో తొక్కునందుక దేన్ని చూసి ఈ రాష్ట్రంలో బిజెపికి మద్దతు తెలుపుతున్నారో చెప్పాల్సిన బాధ్యత కూటమి పార్టీలకు ఉందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా మితిమీరిపోయిన అరాచకం,దందాలు, మోసాలు, ఇసుక దోపిడీలు, భూ దోపిడీలు, ఖనిజాల దోపిడీలు, హత్యకోరులతో పరిపాలించిన జగన్మోహన్ రెడ్డి తిరిగి ఓటు అడిగా హక్కు మీకు లేదని అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులైన అరకు పార్లమెంట్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి పాచిపెంట అప్పలనరసయ్య మరియు పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సవర చంటి బాబు ల కు ఓట్లు వేసిప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలని పబ్లిక్ సెక్టార్ను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో ఏ జిల్లాలో చూసిన అధ్వానమైనటువంటి రహదారులు దర్శనమిస్తున్నాయి. దీని కారణంగా రవాణా వ్యవస్థ వ్యాపారులు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి సురయ్య, లింగరాజు, ఇవి నాయుడు,గోపి నాయుడు,జిల్లా సమితి సభ్యులు ప్రముఖ న్యాయవాది ఉత్తరావల్లి మురళీమోహన్రావు, భామిని మండల కార్యదర్శి జనార్దన్ రావు, వీరఘట్టం మండలం కార్యదర్శి త్రినాథ్, బంగారు తదితరులు పాల్గొన్నారు.

మోసూరు గ్రామంలో పోలీసులు కవాతు

విశాలాంధ్ర-పాచిపెంట: మండలంలో గల మోసూరు గ్రామంలో సాలూరు రూరల్ సిఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం పోలీసుల కవాతు నిర్వహించారు. మే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సిఐ బాలకృష్ణ కోరారు గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా చూడాలని కోరారు. అలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ప్రజలను అవగాహన పరిచేందుకు ప్రతి గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలలో ఉన్న భయాందోళన తొలగించే విధంగా కవాతు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ ర్యాలీలో పాచిపెంట ఎస్ ఐ నారాయణరావు సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

అత్యధిక మెజారిటీ అందించాలి

-అన్నంరాజువలస ప్రచారంలో రాజన్నదొర
-రెయ్యివానివలసలో రాజన్నకు బ్రహ్మరథం.....

విశాలాంధ్ర-సాలూరు రూరల్: మండలం లో అన్నంరాజువలస పంచాయతీ కేంద్రం తో పాటు పంచాయతీ పరిధిలోని అంటివలస,పసుపువానివలస రెయ్యివానివలస, పందిరిమామిడివలస, చీపురువలస,లక్ష్మీపురం,అన్నంరాజువలస గ్రామాలలో వైకాపా అభ్యర్థి పీడిక.రాజన్నదొర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఆర్నేపల్లి.మురళి ఆధ్వర్యంలో స్థానిక గిరిజనులు రాజన్నదొర కు ఘనస్వాగతం పలికారు. సాంప్రదాయ డప్పు,వాయిద్యాలతో పాటు యువత,మహిళలు ధింసా నృత్యాలు చేస్తూ పండగ లా ప్రచారం నిర్వహించారు.అనంతరం రాజన్నదొర గిరిజనులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గత ఎన్నికలలో అన్నంరాజువలస పంచాయతీ లో వైకాపా కు వచ్చిన మెజారిటీ కన్నా ఈ దఫా అధికంగా వచ్చేందుకు కృషి చేయాలన్నారు.వైసీపీ ప్రభుత్వం తోనే సంక్షేమ పాలన సాధ్యపడుతుందన్నారు.సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డి సిఎం కావాలన్నారు.ప్రజాబలం ఉన్న జగన్మోహన్ రెడ్డి సింగిల్ గా ఎదుర్కోలేక ప్రత్యర్థి పార్టీలన్నీ కూటమిలా ఏర్పడ్డాయన్నారు.ఈ కూటమి ప్రజలను మోసగించడమే తప్ప మేలు చేయదన్నారు.2014 ఎన్నికలలో ఈ కూటమి పార్టీలు అబద్ధపు హామీలిస్తూ అధికారం లోకి వచ్చిన సంగతిని గుర్తుంచుకోవాలన్నారు.నిరుద్యోగ భృతి,ఉద్యోగ,ఉపాధి కల్పన,2 రూపాయలకే సురక్షిత త్రాగునీరు అందించడం,రైతు ఋణమాఫీ,డ్వాక్రా ఋణాలు మాఫీ,ఆడబిడ్డ పుడితే 25 వేల రూపాయలు మహాలక్ష్మి పథకం,గ్యాస్ సిలిండర్ లకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సబ్సిడీ,మూడు సెంట్లు భూమిలో పేదవానికి ఇండ్లు,బిసిలకు పదివేలకోట్లతో బిసిల సంక్షేమనిధి,ఇంటికొక ఉద్యోగం లాంటి పథకాలను 2014 ఎన్నికలలో హామీలిచ్చి అధికారం లోకి వచ్చాక విస్మరించారన్నారు.మరల ఈ దఫా ఎన్నికలలో మరొకమారు ప్రజలను మోసగించడానికి కూటమి పార్టీ అభ్యర్థులు అబద్ధపు హామీలను ప్రచారం చేస్తున్నారన్నారు.గిరిజన గ్రామాలన్నీ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉన్నాయన్నారు.గత ఎన్నికలలో అండగా నిలిచినట్లే ఈ సారి

ఎన్నికలలో కూడా అండగా నిలవాలన్నారు.చంద్రబాబు, సంధ్యారాణిలను నమ్మవద్దన్నారు.ఎన్నికల మేనిఫేస్టో లో పొందుపరిచిన ప్రతీ హామీని తప్పకుండా నెరవేర్చే జగన్మోహన్ రెడ్డిని ప్రజలంతా మరొకమారు దీవించాలని కోరారు.ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో వైకాపా సీనియర్ నాయకులు దండి.శ్రీనివాసరావు,స్థానిక ఎంపిటిసి సీదరపు.అనూష తదితరులు పాల్గొన్నారు.....

గిరిజన ప్రాంత అభివృద్ధి కూటమి అభ్యర్థులతోనే సాధ్యం : బీజేపీ అభ్యర్థి రాజారావు

విశాలాంధ్ర-అనంతగిరి : గిరిజన ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులని గెలిపించాలని భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పి.రాజారావు తెలిపారు సోమవారం నాడు అనంతగిరి మండలం మారుమూల పంచాయతీలైన రొంపల్లి, గరుగుబిల్లి, గుమ్మకోట, భీంపాల్ ల గ్రామాలలో తెలుగుదేశం అరకులోయ నియోజకవర్గం ఇంచార్జ్ దొన్ను దొర, కుటమి అభ్యర్థి బిజెపి బలపరిచిన పాంగి రాజారావు కార్యకర్తలతో విస్తృత పర్యటన చేశారు ఈ సందర్భంగా వైకాపాలలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని అందులో ముఖ్యంగా గిరిజన ప్రాంతం మరి అధ్వానంగా తయారైందని ఏ అభివృద్ధి పనీ తలపెట్టిన నిధులు చెల్లించక మధ్యలోన నిలిచిపోయిన ఎన్నో దర్శనం ఇస్తున్నాయని కావున అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలని కోరారు అందుకు ప్రతి ఒక్కరు కూటమి అభ్యర్థులకు అరకు లోయలో బిజెపి అభ్యర్థి కమలం గుర్తుకు ఓటేయాలని అప్పుడే వెనుకబడిన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు ప్రజలంతా దీనిని గమనించి యువత భవిష్యత్తు బాగుండాలంటే అభివృద్ధి ముఖ్యమని సూచించారు ప్రతి ఒక్కరూ పిల్లల భవిష్యత్తును ఆలోచించి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు తప్పక అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు బుజ్జిబాబు బిజెపి మండల అధ్యక్షులు తమ్మన్న బూర్జలక్ష్మి జోగులు ఆనందరావు చిట్టిబాబు బాబి తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

సిపిఎం చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనుంజయ్

విశాలాంధ్ర-చింతపల్లి : ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం అరకు పార్లమెంట్ కాంగ్రెస్, పాడేరు అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండలంలోని అన్నవరం వారపు సంతలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ ఆధ్వర్యంలో సోమవారం జోరుగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ధనుంజయ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఇప్పటికే కేంద్రంలో ఉన్న బిజెపి రానున్న ఎన్నికల్లో బిజెపి కి 400 ఎంపీ సీట్లను గెలిపిస్తే ఉన్న రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని అంటున్నారని, దేశానికి ఇది ఎంత ప్రమాదకరమోనని ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యంగా దేశంలోని షెడ్యూల్ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు అత్యంత నష్టదాయకమన్నారు. ఇప్పటికే ఉన్న చట్టాలు అమలు చేయక పోవడమే కాకుండా గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాల్ని నిర్వీర్యం చేస్తూ సవరణలు చేశారని, ఒకపక్క అటవీ సంరక్షణ చట్టం సవరణ చేసి దేశంలోని అటవీ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కుట్రలు చేస్తున్నారని, మరోపక్క జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దుచేసిన తర్వాత దాని పునరుద్ధరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస ప్రయత్నం చేయకుండా గిరిజన నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ రిజర్వేషన్ ఇవ్వాలని ఇప్పటిదాకా ఉన్న గిరిజన ప్రాంత ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో కనీసం మాట్లాడకపోవడం దారుణమన్నారు. గిరిజన ప్రాంత చట్టాలు, హక్కులు కాపాడుకోవాలన్న, ఉద్యోగ రిజర్వేషన్ కై పోరాడి సాధించుకోవాలన్నా ఇండియా కూటమి బలపరిచిన అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స ను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై, సీపీఎం, సీపీఐ కూటమి బలపర్చిన పాడేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి శతక బుల్లిబాబు ను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఓటరులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాగిన చిరంజీవి పాంగి జీవన్ కృష్ణ సీదరి సత్తిబాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థుల ప్రచారం

జి మాడుగుల: మండలం వంజరి పంచాయితీ పరిధిలో 1. కొత్తూరుపాడు .2 . ములకాయ పుట్టు.3. చెరువు వీధి గ్రామాలలో విస్తృతంగా పర్యటించి సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి అప్పలనర్సయ్య ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శతక బుల్లి బాబును గెలిపించాలని విస్తృతంగా ప్రసారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు. సాగిన ధర్మన్న పడాల్ .గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోర్ర.సర్బు నాయుడు .మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి పి అప్పలనర్సయ్యను అలాగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని శతక బుల్లి బాబును గెలిపిస్తే జీవో నెంబర్ 3 చట్టబద్ధత కోసం. గిరిజన ప్రాంతంలో 100% ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వడానికి కృషి.1/70 చట్టం ప్రతిష్టంగా అమలు చేయడం కొరకు అలాగే బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చకుండా పార్లమెంటులో గిరిజనుల పక్షాన మాట్లాడడం కోసం . అలాగే ఈ గ్రామాల పరిధిలో పోడుభూములకు పట్టాలు .అంత్యోదయా కార్డులు. గృహాలు మంజూరు స్కూల్ భవనాలు అంగన్వాడి భవనాలు మంజూరు చేస్తామని ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి తరపున హామీ ఇస్తున్నాము. కావున ఈ గ్రామాల ప్రజలంతా సుత్తి కొడవలి నక్షత్రం మరియు హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరడమైనది. ఇందుకు గ్రామస్తులు మాట్లాడుతూ తప్పకుండా ఎంపీ అభ్యర్థి %జూ%. అప్పలనర్సయ్యను. ఎమ్మెల్యే అభ్యర్థి సతక బుల్లి బాబును గెలిపించుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ .ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. కొర్ర.సర్బ్ నాయుడు .సిదేరి చినమ్మి.పాంగి భాస్కర్ .కొర్ర నాగేశ్వరరావు. కొర్ర సాల్మన్. గెమ్మెలి రాజు. సిదేరి మల్లేశ్వరరావు. గేమ్మిలి రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలి

రాజ్యాంగ పరిరక్షణ హక్కుల వేదిక నాయకులు వద్దే శోభనాద్రి శ్వరరావు

విశాలాంధ్ర-బెలగాం : ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని రాజ్యాంగ పరిరక్షణ హక్కుల వేదిక నాయకులు వద్దే శోభనాద్రి శ్వరరావు, విజయరావు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ల బృందంతో ఏప్రిల్ 30వ తేదీ మంగళవారం పార్వతీపురం విజయలక్ష్మి కళ్యాణ మంటపంలో (మార్కెట్ యార్డ్ ఎదురుగా) ఉదయం 11 గంటలకు సమావేశం జరుగునని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిరెడ్డి వేణు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పి. శ్రీనునాయుడులు తెలిపారు. సుందరయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు ఇండియా బ్లాక్ అభ్యర్థులకు మద్దతుగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడానికి ఇండియన్ బ్లాక్ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 11 గంటలకు మార్కెట్ యార్డ్ ఎదురుగానున్న విజయలక్ష్మి కళ్యాణ మండపంలో భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక సభ జరగనుందని, ఈ సభకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్లు వద్దే శోభనాద్రీశ్వరరావు, కె. విజయరావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక అజయ్ శర్మ, ఎపి రైతు సంఘం నాయకులు బాబురావు, చుండూరు రంగారావు, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ పాల్గొంటారన్నారు. భారత రాజ్యాంగ హక్కులు పరిరక్షణ కోరుకున్న మేధావులు, యువత, ఉద్యోగులు, కార్మికులు, ప్రజలందరూ పాల్గొనాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్రీదేవి, రాజశేఖర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

278 వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా

విశాలాంధ్ర-మక్కువ: మక్కువ మండలంలో వివిధ గ్రామాల నుంచి 278 వాలంటరీ స్వచ్ఛందంగా వాలంటీర్లు అంతమంది రాజీనామా చేసి జగనన్న ఆశయ సాధన కోసం జగనన్న ప్రభుత్వం తిరిగి అవ్వ తాతల చిరునవ్వులతో మరల జగనన్న ప్రభుత్వ ఏర్పాటు దిశగా కృషి చేస్తామని కదం తొక్కిన వాలంటరీ సైన్యం జగన్ మోహన్ రెడ్డి ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అది అతనికి సాధ్యమని ఇచ్చిన మాట తప్పదు అని వాలంటీర్ భావించారు జై జగన్ జేజేలు పలికారు.

గ్రామ ప్రజలు ఆర్థిక సాయంతో నూతన రోడ్డు శంకుస్థాపన

విశాలాంధ్ర-విఆర్పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రాజుపేట కాలనీ గ్రామ ప్రజలు శబరి గోదావరి నదుల వరదల కారణంగా నష్టపోవలసి వస్తుందని, రెండు సంవత్సరాలుగా పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కారణంగా వస్తున్న వరదల వలన గ్రామ ప్రజలు ఆస్తి ప్రాణ నష్టం జరుగుతుందనే భయాందోళన చెందుతూ ఐక్యంగా గ్రామ ప్రజలందరూ పెద్దల సమక్షంలో మాట్లాడుకుని కొత్త రోడ్డు ఏర్పాటు చేసుకోవాలని ఆర్ఎస్ డబ్ల్యు వాటర్ ట్యాంక్ దగ్గర నుండి రేఖ పల్లి గోలి వెంకటేశ్వర్లు ఇంటి సమీప రహదారిని కలుపుతూ స్థలాన్ని సేకరించి, గ్రామ ప్రజల ఆర్థిక సహాయంతో ఎన్ఆర్ఈజీఎస్ సహకారంతో సోమవారం నూతన రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులో ముందు రానున్న వరదలకు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఈ రోడ్డు నిర్మాణం జరిగితే ఎటువంటి ఇబ్బందు లు తలెత్తకుండా గ్రామ ప్రజలు తమ తమవస్తువులను తీసుకువెళ్ల డానికి వీలుగా ఉంటుందని ఒక ఆలోచన చేసుకుని గ్రామ ప్రజలందరూ ఐక్యమై సొంతంగా రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఎన్ ఆర్ ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతో వైద్య సేవలు అందజేయండి..

విశాలాంధ్ర-పాలకొండ: ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందజేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది. జగన్నాథరావు సిబ్బందికి సూచించారు. సోమవారం,మండలంలో అన్నవరం పిహెచ్సి,పట్టణ ఆరోగ్య కేంద్రాలను సోమవారం ఆయన సందర్శించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులు,గర్భిణీలతో మాట్లాడి ఆరోగ్య పరిశీలన తగు సూచనలు చేశారు. ఎంసీపి కార్డులో వైద్య పరీక్షల వివరాలు పరిశీలించారు. హైరిస్క్ గర్భిణీల ఆరోగ్యాన్ని తరచుగా పర్యవేక్షణ చేయాలన్నారు.పిహెచ్సిలో సాధారణ కాన్పులు జరగాలన్నారు. వ్యాక్సిన్ నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. కాలపరిమితి దగ్గరగా ఉన్న మందులను ముందుగా వినియోగించాలన్నారు. వేసవి జాగ్రత్తల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఓఆర్ఎస్ లభ్యతను అడిగి తెలుసుకున్నారు.వెల్నెస్ కేంద్రాల ద్వారా గ్రామ స్థాయిలో మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. దీర్ఘ కాలిక రోగుల ఆరోగ్యం ఏ మేరకు మెరుగుపడుతుందో పర్యవేక్షించాలన్నారు.అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అంకిత భావంతో వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.అప్పారావు, వైద్యాధికారులు డాక్టర్ కమల్ నాథ్, డాక్టర్ వెన్నెల,డాక్టర్ తేజ రతన్ రాజ్,డెమో వై.యోగీశ్వర రెడ్డి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి నేను చూపిస్తా

పొలిట్‌బ్యూరో సభ్యురాలు, టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి సంధ్యారాణి

విశాలాంధ్ర-పాచిపెంట: ఎమ్మెల్యేగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపెడతానని టిడిపి పోలీసు బ్యూరో సభ్యురాలు టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలో గల పనుకువలస పంచాయతీ పరిధిలో గల కందిరీ వలస కోస్టువలస గుంట మామిడి వలస చిన చీపురు వలస పెద చీపురు వలస చెరుకుపల్లి గ్రామాలలో సోమవారం పర్యటించారు .రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయానని ఈసారి తనకు ఒక్క అవకాశం కల్పించాలని గిరిజన గ్రామాల ప్రజలను అభ్యర్థించారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మీ గ్రామాలు అభివృద్ధి చేసి చూపెడతానని ఆమె అన్నారు రాష్ట్రంలో రానున్నది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో గిరిజనులకు గిరిజన గ్రామాలకు ఎలాంటి అభివృద్ధి లేదని అన్నారు ప్రతి ఒక్కరూ ఆలోచించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించి.అసెంబ్లీకి పంపాలని ఆమె కోరారు. కూటమి తరపున చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందే విధంగా రూపకల్పన చేశారని ఆమె అన్నారు .తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గతంలో అమలు చేసిన పథకాలతో పాటు అదనంగా ఈ సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందని ఆమె అన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము రైతు భరోసా వంటి కార్యక్రమాలతో పాటు ఈ సూపర్ సిక్స్ పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు. మీరంతా ఆలోచించి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు .ఈ సందర్భంగా పనుకువలస పంచాయతీ పరిధిలో గల పలు గ్రామాల నుండి 100 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా పార్టీ కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. ఇదే ఉత్సాహము ఇదే జోష్ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుపై వేసి నన్ను కమలం గుర్తుపై వేసి గీతను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఆర్పి బంజే దేవ్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాదు బాబు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముఖి సూర్యనారాయణ కేతిరెడ్డి చంద్ర శేఖర్ బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నూతన ఉప విద్యాశాఖాధికారిగా రాజ్ కుమార్

విశాలాంధ్ర-బెలగాం : నూతనంగా ఉప విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాజ్ కుమార్ కు సోమవారం పి.ఆర్.టి.యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆమరపు సూర్యనారాయణ, జిల్లా ప్రధానకార్యదర్శి కాగాన విజయ్ లు కలసి అభినందనలు తెలియచేశారు. మీ అధ్వర్యంలో విద్యాశాఖ ముందుకు వెళ్లాలని వారు కోరడం జరిగింది. విద్యాభివృద్ధికి నేను కృషి చేస్తాను మీరు కూడా సహకరించాలని ఉప విద్యాశాఖాధికారి రాజ్ కుమార్ వారిని కోరారు.

రాజ్ కుమార్ కు అభినందనలు

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్/బెలగాం : కొత్తగా చేరిన ఉప విద్యాశాఖాధికారి రాజ్ కుమార్ కు అభినందనలు తెలియజేస్తూ సోమవారం డిఈఓ మేడంకు తమ సమస్యలపై పి.ఆర్.టి.యు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ అమరాపు సూర్య నారాయణ, జిల్లా జనరల్ సెక్రటరీ విజయ్ కాగాన వినతిపత్రం అందజేశారు. స్పాట్ అమౌంట్ ఈరోజు బ్యాంకుకి పంపడం జరిగిందని, డిప్యూటీ డిఈఓ ఆర్డర్ ఆర్జేడీయె పంపడం జరిగిందని, కేజీబీవీ టీచర్స్ స్ట్రైక్ పీరియడ్ ఏరియర్స్ స్టేట్ నుండి చెల్లించమని ఎటువంటి ఆర్డర్స్ లేనందున ఇవ్వడం లేదని, సంచన వాసు జూనియర్ అసిస్టెంట్ మోడల్ స్కూల్ ములక్కాయ వలస మక్కువ వారికి వేతనం చెల్లింపులు గూర్చి న్యాయం చేస్తామని డిఈఓ తెలిపారని అన్నారు. ప్రమోషన్ రెగ్యులరైజేషన్ లో 1 ఇయర్ కాలంలో ఈఎల్.. మెడికల్ లీవు,చైల్డ్ కేర్ లీవ్ పెడితే ప్రోబేషన్ పీరియడ్ పొడిగించి ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని చెప్పడం జరిగిందని, యుడిఐఎస్ఈ లోపాలపై ఇచ్చిన మెమోలు గూర్చి బాధపడనవసరం లేదని, డ్యూటు టెక్నికల్ ప్రాబ్లం అని వ్రాసి ఇమ్మని డిఈఓ మేడం తెలిపారని చెప్పారు.

పార్వతీపురం శాసనసభ స్థానం నుంచి ఇద్దరు అభ్యర్థులు ఉపసంహరణ



విశాలాంధ్ర -పార్వతీపురం: పార్వతీపురం శాసనసభ నియోజకవర్గం నుండి ఇద్దరు అభ్యర్థులు సోమవారం విత్ డ్రా రిటర్నింగ్ అధికారయిన ఆర్డీవో కే హేమలత తెలిపారు. అక్కేన మోహనరావు,పారిశర్ల అప్పారావులు వారినామినేషన్లను ఉప సంహరించుకున్నారని తెలిపారు.

కూటమి గెలుపునీ ఎవరూ ఆపలేరు

అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముచ్చ శ్రీను

విశాలాంధ్ర-ఏటపాక: కూటమి గెలుపును ఎవరు ఆపలేరనీ టిడిపి, బిజెపి, జనసేన నాయకులూ పేర్కొన్నారు. కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం సోమవారం ఎటపాక మండలం బొజ్జిగుప్ప లో నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముచ్చ శ్రీను పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీర తాయని, చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్‌సిక్స్ పథకాల పేరుతో మహిళ సాధికారతకు సంక్షేమ పథకాలను అమలు చేయను న్నట్లు వివరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు ప్రతి చిన్న విషయాన్ని పరిగణలోకి తీసుకొని టీడీపీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కూటమి అత్యధిక సీట్లతో కూటమి అధికారంలోకి రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రంపచోడవరం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష, అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీతను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులూ మూడే సతీశ్ కుమార్, కోడి కాంతారావు, ముచ్చ రాము, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులకు ప్యాకేజీలు పునరావాసం కల్పించాలి : బిఎస్పి

విశాలాంధ్ర-చింతూరు: పోలవరం నిర్వాసితులకు పునరావాసం, పరిహారాలు కల్పించేంతవరకు బాధితులకు అండగా ఉంటుందనీ బహుజన సమాజ్ పార్టీ తరపున అరకు పార్లమెంటరీ పోటీ చేస్తున్న వారం అవశ్యలహరి అండగా ఉంటుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు బిఎస్పి ఏర్పడిందన్నారు.ఈ మేరకు చింతూరు శబరి ప్రెస్ క్లబ్లో సోమవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అంతేగాక ఇప్పటికే ఉన్న గిరిజన చట్టాలను తుంగలో తొక్కారన్నారు. దీనికి తోడు బోయ వాల్మీకి ఎస్టీ జాబితాలో చేరిస్తే అసలైన గిరిజనులకు అన్యాయం చేసినట్లు అవుతుందన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బి యస్ పి అభ్యర్థి కాకూర్ కన్నం రెడ్డి మాట్లాడుతూ గిరిజన చట్టాలను అడ్డం పెట్టుకొని కొంతమంది బాగుపడుతున్నారు. గిరిజన ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే బి ఎస్ పి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.దీర్ఘకాలికంగా ఉన్న గిరిజన సమస్యలైన ప్రతి ఒక్కరికి నివసించడానికి ఇల్లు, భూసమస్యలు, తాగునీరు, సాగునీటి సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, రంపచోడవరం బిఎస్పి నియోజవర్గం ఇంచార్జ్ సాందల మంగిరెడ్డి, ఫన్ని, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామాలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గెద్దలుప్పి గ్రామానికి చెందిన ఏడుగురు వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ ఈశ్వరరావు తెలిపారు.సోమవారం వారు ఎంపిడిఒకు కలిసి రాజీనామాలు అందజేయగా ఆమోదం చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఏప్రిల్ నెలకు 11వేల639 పెన్షన్లు మంజూరు కాగా,8211 పెన్షన్లు నేరుగా వారిఖాతాలో జమ అవుతుందన్నారు. 3428 మందికి పెన్షన్లను వారిఇంటికి వెళ్లి నేరుగా సచివాలయం సిబ్బంది ఇస్తారని చెప్పారు. అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

టీడీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండలంలో చెముడు గ్రామపంచాయతీలో పొలిట్ బ్యూరో గుమ్మడి సంధ్యారాణి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరి కండువా వేసుకున్నారు. అలాగే కొయ్యన పేట గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్ వైసీపీ సీనియర్ నాయకులు కొయ్యానా కాశీ విశ్వనాథం కాశినాయుడుతనఅనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీ కండువా వేసుకోవడం జరిగింది. కొయ్యాన కాశి నాయుడు చింతల గోపాలకృష్ణ మూర్తి ఆర్లి కృష్ణ మూర్తి ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి పార్టీ కండువా వేసి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా కొయ్యను పేట మాజీ సర్పంచ్ కాశి నాయుడు చెముడు గ్రామం ఎంపీటీసీ చింతల గోపాల కృష్ణమూర్తి తన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వలనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని సాధ్యమని నమ్మకంతో వైసిపిని వీడి టిడిపికి చేరాము అని చెప్పారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మక్కువ మండల అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి ప్రసాద్ నాయుడు చెముడు టిడిపి నాయకులు గొంగాడ భూషణ్ రావు బొంగు వాసుదేవరావు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బోడిశెట్టి గౌరీ శంకర్రావు చింతల తవిటి నాయుడు కార్యకర్తలు టిడిపి శ్రేణులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లక్ష విలువ చేసే లిక్విడ్ గంజాయి స్వాధీనం..

-ఒకరు అరెస్ట్ - అన్నవరం ఎస్ఐ రాజారావు

విశాలాంధ్ర-చింతపల్లి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా తమకు అందిన ముందస్తు సమాచారం మేరకు మండలంలోని అన్నవరం పోలీసు స్టేషన్ పరిధిలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తుండగా సుమారు 1 లక్ష రూపాయల విలువ చేసే ఒక కేజీ లిక్విడ్ గంజాయితో ఉన్న వ్యక్తిని గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని అన్నవరం ఎస్సై రాజారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు సమాచారంతో తమ సిబ్బందితో కలిసి కొత్తూరు బయలు జంక్షన్ వద్ద సోమవారం తనిఖీలు నిర్వహిస్తుండగా లిక్విడ్ గంజాయి పట్టుబడిందన్నారు. ఈమేరకు గంజాయిని స్వాధీనం చేసుకుని, గంజాయి తరలిస్తున్న గొప్పు గుడిసెలు గ్రామానికి చెందిన పాంగి శివాజీ అనే వ్యక్తిని అరెస్టు చేశామని ఎస్సై తెలిపారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. స్టేషన్ పరిధిలో ప్రతిరోజు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. గంజాయి సాగు, రవాణా, అక్రమ నగదు, అక్రమ మద్యం తరలింపు తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుమ్మడిగూడ లో టీడీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర -కురుపాం: మండలం లోని గుమ్మిడిగూడ పంచాయతీ గ్రామాలలో మండల కన్వీనర్ కెవి కొండయ్య ఆధ్వర్యంలో తెలుగు దేశం, జనసేన, బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి , ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత లను గెలిపించాలని ఇంటి ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు. తెలుగుదేశం మ్యానిఫెస్టోలో అంశాలు వివరించారు... గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి శతశాతం జరుగాలంటే ఉమ్మడి అభ్యర్థి లను గెలిపించాలని కోరారు. తెలుగుయువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, మాజీ ఎంపీపీ రమణమూర్తి, అరకు పార్లిమెంట్ యువత కార్యదర్శి రామక్రిష్ణ, నియోజకవర్గం మహిళా కార్యదర్శి వేంపటాపు భారతి, తెలుగుదేశం నాయకులు త్రిపుర, మాసయ్య, కర్రి శ్రీను, సందీప్, శరత్ ,మిన్న నాయకులు వివిధ హెూదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు జనసైనికులు జనసేన నాయకులు పాల్గున్నారు.

ఉపసంహరణచేసిన ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు టిడిపిలో చేరిక



విశాలాంధ్ర -పార్వతీపురం: పార్వతీపురం శాసనసభ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్ దాఖలుచేసిన అక్కివరపు మోహనరావు, పారిశర్ల అప్పారావులు ఉపసంహరణ చేసుకొని ఇరువురు అభ్యర్థులు టీడీపీఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్రను కలిసారు. ఈకార్యక్రమంలో మజ్జికృష్ణమోహన్ ,గొట్టాపు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బరిలో 17 మంది అభ్యర్థులు

రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో వి అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల బరిలో 17 మంది అభ్యర్థులు నిలిచారని అరకు రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి .అభిషేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 22 మంది అభ్యర్థులలో ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శెట్టి గంగాధర్ స్వామి, వైసిపి అభ్యర్థి రేగం మత్స్యలింగం, బిజెపి అభ్యర్థి పాంగి రాజారావు, బిఎస్పీ అభ్యర్థి లకే రాజారావు, దండకారణ్య పార్టీ, చుంచు రాజబాబు , స్వతంత్ర అభ్యర్థులు గెమ్మిలి కృష్ణారావు, వంతల రామన్న, నారాజి మధుబాబు, మోస్య సుజాత ,సమర్ధి భవాని ,సివేరి అబ్రహం, సమర్ధి రఘునాథ్,చండ ఏలియా, కిల్లో అనిల్ కుమార్, పి రామకృష్ణ, కమ్మిడి నిర్మల, జై భారత్ పార్టీ అభ్యర్థి, బురిడీ ఉపేంద్ర, ఎన్నికల బరిలో నిలిచారు.